# నిర్ణయం

మా.నీ.మ

"ప్రభూ, నువ్వా!" అంది తలుపు తీసిన కాంత ఆశ్చర్యపోతూ.

"ఆ...నేనే..." అన్నాడు ప్రభు "నమ్మకం కలగటం లేదా?"

కాంత అలా నిల్చునే వుండిపోయింది.

"బాగున్నావా కాంతా?" అన్నాడు ఏమని పలుకరించాలో తెలియక.

ఆ ప్రశ్నతో తెలివి వచ్చినట్లయింది. తన పరిస్థితి గుర్తుకి వచ్చింది.

పైట కొంగుతో ముఖం కప్పుకుని లోనికి పరుగెత్తింది.

ప్రభుకి ఏం చేయాలో తెలియలేదు

"ఎవరు కావాలి అంకుల్...?" అచేతనంగా నిలబడిన ప్రభు వెనుదిరిగాడు.

ఏడేళ్ళ బాబు ఆశ్చర్యంగా చూస్తున్నాడు ప్రభువంక.

"నిలబడిపోయారేం అంకుల్, లోనికి పదండి" అన్న మృదువచనంతోపాటు "ఏంరా...అంకుల్ని అలాగేనా నిలబెట్టటం? ఎవరైనా వస్తే లోనికి పిలిచి కూర్చోపెట్టాలని చెప్పలేదు మమ్మీ" అన్న గదమాయింపుకి ఆశ్చర్యపోతూ ఆ పిల్లవైపు చూశాడు.

'నేను పెద్దదాన్నిసుమా!' అన్న ఆరిందాతనం గోచరిస్తుందా ముఖంలో.

"ఇప్పుడే వచ్చాను పాపా! పదండి లోనికి" అంటూ బ్రీఫ్‌కేస్ పట్టుకుని దారితీశాడు.

"ఇంతకీ మీ పేర్లు చెప్పలేదు" అన్నాడు సోఫాలో కూర్చుని, యిద్దరినీ చెరొకవైపు కూర్చోపెట్టుకుని

"నా పేరు మధు సెకండ్ స్టెప్. అక్కేమో... సుధ. ఫిఫ్త్" అన్నాడు మధు

"వెరీ గుడ్. ఇంతకీ మీ మమ్మీ ఏరీ?"

"ఇప్పుడే పిలుస్తా" అని తుర్రున వెళ్ళిన మధు, ముఖం వేళ్ళాడేసుకుని తిరిగివచ్చాడు.

"మమ్మీ దేముడిదగ్గర కూర్చుని ఏడుస్తూంది" అన్నాడు బిక్కముఖంతో

"మమ్మీ...డాడీ చచ్చిపోయిన తర్వాత ఎప్పుడూ ఏడుస్తూనే వుంటుందంకుల్" అంది సుధ రిపోర్టిస్తున్నట్లు

"ఐ...సీ...సరే, ముందు మీరి స్వీట్సు తినండి" అంటూ బ్రీఫ్ తెరచి స్వీట్సందించాడు.

"ఏయ్...మమ్మీ దెబ్బలాడుతుంది"

"ఫర్లేదు. అంకుల్ తెచ్చారుగా. మనకోసమే!" బాబు తినసాగాడు.

"సుధా! నేను మమ్మీతో చెప్తాను తినమ్మా ఇదిగో ఇంకా ఏం తెచ్చానో చూడండి, మీకోసం"

ఇంకో పాకెట్ తీసి, కీ యిస్తే ఎగిరే విమానం తీసి బాబుకిచ్చాడు. కళ్ళుమూసి, తెరిచే బొమ్మ పాపకి...

"నిజంగా యిది నాకేనా?" అంది ఆసక్తిగా చూస్తూ సుధ

**వెడల్పయిన ఆమె నుదురు, చిన్నబోయిన మెడ, బోసిపోయిన చేతులు చూస్తూంటే ప్రభుకి నోటమాట రావటం లేదు. జీవితంలో ఇటువంటి ప్రళయ సన్నివేశం ఎదురౌతుందని కలలోకూడ తలచలేదు.**

"ఆ...నిజంగా మీకే! చక్కగా ఆ స్వీట్స్ తినేసి వెళ్ళి మీ ఫ్రెండ్సుకి చూపెట్టండి"

గబగబ తిని బొమ్మలు తీసుకుని పారిపోయేరు

బూట్లు విప్పి, లోనికి వెళ్ళాడు

అటువైపు తిరిగి టీ కాబోలు కలుపుతూంది కాంత

"కాంతా!"

"........."

"జరిగినది చాలా ఘోరమే అనుకో! అయినా నువ్విలా దిగులుపడుతూ వుంటే, పసిపిల్లలు..."

"వాళ్ళకోసమే అగ్నిపర్వతాన్ని కడుపులోనే దాచుకున్నాను ప్రభూ! కాని...అప్పుడప్పుడు నన్ను నేనే కంట్రోల్ చేసుకోలేకపోతున్నాను. కడుపులో దాచుకున్న బడబాగ్ని లావాగా మారి బయటకు పెల్లుబికివస్తూ వుంటుంది"

వెడల్పయిన ఆమె నుదురు, చిన్నబోయిన మెడ, బోసిపోయిన చేతులు చూస్తూంటే ప్రభుకి నోటమాట రావటంలేదు. జీవితంలో ఇటువంటి సన్నివేశం ఎదురౌతుందని కలలోకూడ తలచలేదు

కాంతే అంది "టీ తాగు. తర్వాత స్నానం చేసి కూర్చుంటే ఈలోపల వండి పెట్టేస్తాను"

డైనింగ్ టేబిల్‌దగ్గర కుర్చీలో కూర్చుని టీ తాగుతూ అన్నాడు ప్రభు "ఇప్పుడు నీకు ఎందుకా శ్రమ? విషయం తెలిసిన తరువాత ఉండబట్టలేక ఒకసారి చూచిపోదామని వచ్చాను"

"శ్రమకేముందిగాని...కేవలం చూసిపోవటానికే వచ్చేవన్నమాట!" అంది సూటిగా అతని కళ్ళల్లోకి చూస్తూ

"అబ్బే...అదేంకాదు సరే, వుంటానులే!" అన్నాడు మళ్ళీ హాలులోనికి వస్తూ.

"త్వరగా స్నానం చెయ్యి. ఆటువైపు బాత్‌రూమ్ అవీ వున్నాయి పిల్లలతో కలసి భోజనం చేద్దువుగాని..." లోనికి వెళ్ళింది కాంత

సిగరెట్ వెలిగించి ఒకసారి యిల్లంతా కలియ తిరిగాడు చిన్న గెస్ట్‌రూం. రెండు బెడ్‌రూమ్‌లు ఒక రూం తలుపు మూసివుంది. రెండవది పిల్లలది. ఇల్లు చక్కగా, నీట్‌గా వుంది.

స్నానంచేసి వచ్చేసరికి పిల్లలు వచ్చేరు.

"అంకుల్, ఎదురింటి రాజేమో నా విమానం చూచి ఉడుక్కున్నాడు తెలుసా? మరేమో ఎప్పుడూ వాడి రైలును ముట్టుకోనివ్వడు. ఇప్పుడేమో యిదిచ్చేస్తే రైలు యిస్తాడుట!" కళ్ళు తిప్పుకుంటూ రిపోర్టు చేశాడు మధు.

"మరి యిచ్చెయ్యలేకపోయేవా?"

"ఛీ...బోడిరైలు ఎవరిక్కావాలి? ఎంచక్కా విమానమయితే లండన్, అమెరికా, అన్నీ చూడొచ్చు"

"ఏమిటి దీనిపేనే!"

"ఓగాస్ ...ండిప్పుడు నా ప్లేన్ లండన్ వెళ్తాం" అంటూ కి ఇవ్వసాగేడు

"అంకుల్ వాళ్ళ రాజియేమో నా బొమ్మ చూచి ఇలాంటి బొమ్మే ఇప్పుడే కొనమని వాళ్ళ మమ్మీని పేచీ పెడ్తాందంకుల్. అసలిక్కడ ఇలాంటివి దొరుకుతాయేమిటి?"

"లేదమ్మా. బొంబాయినుండి తెచ్చాను. నీ కోసం" ఎత్తుకుని ఇద్దరినీ ముద్దు పెట్టుకున్నాడు

కాంత వడ్డిస్తూంటే పిల్లలతో కబుర్లు చెప్తూ భోజనం కానిచ్చేడు గెస్టు రూంలో వాల్చిన మడత మంచంమీద పడుకుని కాలక్షేపం కోసం కొన్న మాగ్జైన్ తిరగెయ్యసాగాడు.

పిల్లలను పడుకోబెట్టి వచ్చింది కాంత.

"కూర్చో కాంతా ..." అన్నాడు లేచి కూర్చుంటూ.

ప్రక్కనున్న కుర్చీలో కూర్చుంది కాంత

ప్రభుకి ఏం మాట్లాడాలో తెలియటం లేదు. కిలకిల నవ్వుతూ గలగల పారే సెలయేరులా ఎప్పుడూ కబుర్లు చెప్పే కాంత మౌనంగా, గంభీరంగా వుంటే ఏం చెయ్యాలో తెలియటం లేదు ఇందుకేనా ఇంత దూరం పరుగెత్తుకుని వచ్చింది? పరామర్శ చేయటం చేతకాదు.

"ఇల్లు చాలా బాగా కట్టారే" అన్నాడు నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

"హూ..." నిట్టూర్చింది "అన్నీ అమర్చుకున్నారు. అనుభవించే యోగమే లేకుండా పోయింది"

"అసలింతకీ...ఎలా జరిగింది?"

"ఏక్సిడెంట్. స్కూటర్‌మీద వస్తూ ఉంటే లారీ గుద్దేసింది. ముందు రోజే దీపావళి కొత్త ఇంట్లో మొదటి పండగ కదా అని ఎంత సరదాగా జరుపుకున్నామో. మరునాడే నా జీవితానికి అమావాస్య ప్రారంభం అవుతుందని తెలిసింది కాదు" దుఃఖాన్ని గొంతులోనే అదిమి పెట్టుకుంది.

"........."

"స్కూటరు కూడ తుక్కుతుక్కయింది" సరదాపడిఇల్లుకట్టేముందే లోన్‌పెట్టితీసుకున్నారు"


"అయితే...ఈ ఇల్లు"

"ఇదీ అంతే హౌస్ బిల్డింగ్ అడ్వాన్సు తీసుకోగా ఇంకా బయట బోలెడు అప్పులు చేశారు త్వరలో తీర్చెయ్యవచ్చులే అని...ఇంత చిన్న వయసులో ఇల్లు కట్టించేరని అందరూ ఎంత అభినందించేరో..."

"ఇలా ఒంటరిగా వున్నావేమిటి? మీ వాళ్ళెవరూ రాలేదా?"

"హు...మా వాళ్ళు ఎవరున్నారు అమ్మ. నాన్నగారు ఒకరి వెనుక ఒకరు నా పెళ్ళయిన ఏడాదిలోపే పోయారు అన్నయ్యలు వచ్చేరు ముందీ ఇల్లూ, ఆర్భాటం చూచి మా ఇంటికి రా అంటే మా ఇంటికి రా అని దెబ్బలాడారు బహుశ ఆయన తాలూకు డబ్బుకూడ బాగా అందుతుందని అనుకుని వుంటారు ఇంతలో ఈ అప్పుల సంగతి తెలిసింద ముందీ లావాదేవీలన్నీ తేల్చుకుని ఉత్తరం వ్రాస్తే వచ్చి తీసుకుని వెళ్తామని చెప్పి నెమ్మదిగా జారుకున్నారు"

'ఎంత అన్యాయం? ఆడపిల్లని' పసిపిల్లలని వదిలి ఎలా వెళ్ళారో' ఆక్రోశించింది ప్రభు హృదయం పెళ్ళి కాకపోతే మా పిల్ల మాకేం బరువుకాదు అంతేకాని కుంహీనుడికిచ్చి పెళ్ళి చేస్తామా' అని ఆనాడు బీరాలు పల్కింద వీళ్ళేనా? ఆలోచించసాగాడు



"నువ్వు పడుకో ఎప్పుడు బయలుదేరావో" లేస్తూ అంది కాంత

"బొంబాయినుండి కంపెనీ పనిమీద విశాఖ వెళ్తున్నాను. పదిరోజులుండాలి నీవూ పిల్లలూ కూడ రాకూడదూ? కాస్త ఛేంజ్‌గా ఉంటుంది. ఈ సమయంలో స్థలం మార్పు నీకు చాలా అవసరం"

"ఇప్పుడేమీ అలాటివి పెట్టుకోకు" తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయింది.

* * *

"ఏయ్ ... పిల్లలూ ... మీరెప్పుడయినా సముద్రం చూసేరా?"

కాఫీ తాగుతూ అడిగాడు పిల్లల్ని.

"లేదు అంకుల్ ఈ హైదరాబాదు, లేకపోతే తాతగారి వూరు ఇంకెక్కడికీ వెళ్ళలేదు" సుధ అంది.

"సరే అయితే నాతో విశాఖపట్నం వస్తారా? చక్కగా అక్కడ సముద్రం, హార్బరు, షిప్‌యార్డ్ అన్నీ చూపిస్తాను"

"షిప్‌యార్డ్ అంటే ఏమిటి?" కుతూహలంగా అడిగాడు మధు

"అంటే ఓడలు తయారుచేసే కంపెనీ అన్నమాట"

"అమ్మో సముద్రంలో పెద్దపెద్ద ఓడలొస్తాయిట కదూ. అవి మునిగిపోకుండా ఎలా ఉంటాయి? అంత పెద్ద ఓడల్ని ఎలా కడ్తారు"

"అన్నీ చూపిస్తా మరి నాతో వస్తే"

"వస్తాం అంకుల్" హుషారుగా అని అక్కవైపు చూశాడు మధు.

సుధ ఏదో ఆలోచిస్తూంది.

"ఏం సుధా? నువ్వు మాట్లాడవేం?"

"మమ్మీ వస్తేనే నేను వస్తా"

శాంత సుధని దగ్గరకు తీసుకుంది.

"మమ్మీ ఎక్కడికీ రాదు అంకుల్ అప్పుడైతే చక్కగా షికారుకి, సినిమాకీ తీసుకుని వెళ్లేది"

"రా శాంతా! పిల్లలు చూశావా ఎలా అంటున్నారో..."

పిల్లలు బ్రతిమాలగా బ్రతిమాలగా తప్పలేదు శాంతకు

* * *

సుధ, మధు అలలతో పాటు కేరింతలు కొట్టుకుంటూ ముందుకీ వెనక్కీ పరుగెడ్తున్నారు ప్రభు ఇద్దరినీ చెరొకచేత్తో పట్టుకుని వాళ్ళతో పాటు ఆడుతున్నాడు

గట్టున్న కూర్చున్న శాంత మదిలో...ఆలోచనా తరంగాలు...గత స్మృతులు...

* * *

ప్రభు శాంత యిసుకలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు కాలేజీ చదువుల గురించి. అమ్మాయిల వేష భాషలు, అబ్బాయిల ప్రవర్తనల గురించి...

సముద్రంలో చంద్రోదయమయింది.

నీలిరంగు నీటిపై చంద్రకిరణాలు తళతళ మెరుస్తున్నాయి.

"అబ్బ......ఎంత బాగుంది!" అన్నదా దృశ్యాన్ని చూచి పరవశిస్తూ.

"పద అలా నీళ్ళల్లోకి వెళ్దాం. దగ్గరనుండి చూడవచ్చు"

"అమ్మో... నాకు భయం బాబూ..."

"భయమెందుకు? నేనున్నాను కదా..."

వద్దంటున్నా చెయ్యి పట్టుకుని లాక్కుని పోయేడు. అలలు పాదాలు తడుపుతూ వుంటే. కాళ్ళక్రింద మెత్తని యిసుక గరగర కరగిపోతూ వుంటే...భలే సరదాగా వుంది.

"అమ్మో..." కేకవేసి చెవులు గట్టిగా మూసుకుంది

కళ్ళు తెరిచే సరికి ప్రభు రెండు చేతులు చుట్టేసి వున్నాయి

అల వెనక్కు వెళ్ళి నవ్వుతూంది నీ బట్టలన్నీ తడిపేశాను కదా అన్నట్లు

"ఎందుకంత భయం?" నవ్వుతూన్న అతని కళ్ళల్లోకి చూస్తూ చూపులు దించుకుంది.

"యిలా చాలా బాగుంది కదూ..." చెవులలో గుసగుసలాడాడు.



మూర్ఖుడు

"మీ ఎద్దుల్ని మోడల్‌గా పెట్టుకుని నేను గీసిన చిత్రం ఒకాయన అయిదువేలకు కొన్నాడండి" అన్నాడు చిత్రకారుడు సీతారావు, పుల్లయ్యతో

"ఎవడా మూర్ఖుడు. నాలుగు వేలిస్తే సజీవమైన నా ఎద్దుల్నే ఇచ్చేవాడినిగా" అన్నాడు పుల్లయ్య.

-సుశ్రీ (నిడుబ్రోలు)

"ఛీ..." అంటూ విడిపించుకుని పరుగెత్తబోయింది. కానీ తడసిన చీర కాళ్ళకు చుట్టుకుపోయి ముందుకి సాగనివ్వలేదు

* * *

"మమ్మీ... నీళ్ళల్లో ఆడుకుంటే ఎంత బాగుందో. నువ్వూరా మమ్మీ..." సుధా మధు రెండు చేతులూ పట్టుకుని లాగుతున్నారు

"వద్దు మీరాడుకోండి"

"మమ్మీ రాదుట అంకుల్..." మధు కేక వేశాడు.

'లాక్కుని రండి' అన్నట్లు ప్రభు సౌంజ్ఞ చేస్తున్నాడు.

చటుక్కున లేచి నిలబడి అంది.

"చాలు పిల్లలూ...యింక పదండి"

సింహాచలేశ్వరుణ్ణి దర్శించుకుని తీరుబడిగా దేవాలయంచుట్టూ వున్న విశేషాలు చూస్తున్నారు. బొమ్మలన్నీ చూపించి విశదంగా చెప్తున్నాడు ప్రభు

"అల్లదేమిటి అంకుల్? ఆ స్థంభానికి దండం పెడుతున్నారేమిటి?"

"దానిని కష్టస్థంభం అంటారు..." ప్రభు ఏదో చెప్తున్నాడు.

శాంత మనసు గతంలోకి వెళ్ళింది.

* * *

"ఏమిటలా చూస్తున్నావు? నువ్వూ మొక్కుకుంటావా?"


"ఆ... ఏమిటది? చూస్తున్నానంతే"

"మరేమో... దానికి మొక్కుకుంటే...బుజ్జి బుజ్జి పాపాయి... బుల్లిబుల్లి పాపాయి..." అభినయం చేయసాగాడు ప్రభు

"ఛీపాడు" మూతిమూ ఠెడు సాగదీసింది.

చవగ్గా

-జయబాబు





## వెరైటీ

"ఎలా ఉందిరా సినిమా?" అడిగాడు సుధాకర్, దివాకర్‌ని.

"అంత వెరైటీగా లేదురా, ఎందుకంటే. హీరో తాను ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి చేసికున్నాడు!" బాధపడిపోతూ అన్నాడు దివాకర్.

-జూపిటర్ హైద్రాబాద్)

"ఛీ అంటావేమిటి? నాకు పాపలంటే ఎంతో యిష్టం నువ్వెప్పుడు ఎత్తుకుంటావో..."

ఫో...

* * *

"అదేమిటలా సిగ్గుతో కూలబడిపోయేవు డియర్... ఎత్తుకుని ఎక్కించనా..." ప్రభు నడుంమీద చెయ్యివేశాడు.

"నువ్వెక్కడున్నావింత సేపూ? వాళ్ళందరూ ఎలా పారిపోయారో చూసేవా? నేను సంపెంగలు కొనుక్కొచ్చేలోపున?"

"వాళ్ళందరూ పోతే పోనీలే ఇలా మనం యిద్దరం వంటరిగా వెళ్తూవుంటే ఎంతబాగుందో తెలుసునా?"

"అబ్బ... ఎంత చక్కని జంట?" పోతూ పోతూ ఎవరో కామెంట్ చేశారు

"బ్రూట్స్..." అంది కోపంగా.

"ఏం... మనం చక్కగా వున్నాంకాబట్టి... జంటగావున్నాం కాబట్టి... చక్కటి జంట అన్నారు తప్పేముంది?"

"తప్పేముంది?" వెక్కిరించుకుంటూ త్వర త్వరగా పైకెక్కింది.

* * *

"ఏమిటమ్మా అక్కడే కూలబడిపోయేవు?" సుధ చెయ్యిపట్టుకుని కుదుపుతూంది.

"ఏంలేదమ్మా కాస్త కళ్ళుతిరిగాయంతే. పద వస్తున్నా."

ప్రభు మధుని ఎత్తుకుని కొండ దిగుతున్నాడు.

సుధవెళ్ళి అతని చెయ్యి పట్టుకుంది.

శాంత చుట్టూ చూచుకుంటూ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నడవసాగింది.

"అబ్బ ఎంత బాగున్నాయో గులాబి పువ్వులు? అంకుల్ నాకో రెండు కోసి పెట్టవా..." సుధ అడుగుతూంది

"మాలి నడుగుదాం లే అమ్మా..."

మాలికి డబ్బులిచ్చి రెండు పువ్వులు కోసి సుధ తలలో పెట్టబోయాడు.

"మరి మమ్మీకో..."

"నాకొద్దు లేమ్మా. నువ్వు పెట్టుకో..." శాంత కంఠం వణికింది.

ప్రభు చేతులు కంపించేయి.

* * *

"ఈ గులాబీ నీ తల్లో ఎంతఅందంగావుంది?"

"ఈ పూలన్నీ నీ పాదాల దగ్గర రాశులుపోసి, పూజచేయాలని అనిపిస్తూంది..."

...

"ఈ పూలతో మెత్తనిపాన్పు పరచి..."

"ఏయ్...మితిమీరు తున్నావ్...పద మన వాళ్ళెళ్ళి పోతున్నారు"

* * *

"మమ్మీ...యిదిగో పువ్వు. ఎంత బాగుందో..."

"బాగుంద బాబూ. ఎవరుకోశారు?" చేతిలోకి తీసుకుని వాసన చూస్తూ అడిగింది.

"అంకుల్..."

"నీ పర్టుకి పెడ్తాను బాబూ..."

* * *

పదిరోజులూ అవతల పనులు చూసుకుంటూ ముఖ్యమైన ప్రదేశాలన్నీ చూపించాడు ప్రభు

పిల్లలకి సరదాగా వుంది. కాని...శాంత...

పాత స్మృతులనుండి బయటకు రాలేక పోతూ వుంది.

ఆ రోజు...

యూనివర్సిటీలో ప్రభుకి ఏదో 'టాక్' వుంది.

శాంత, పిల్లలూ ముందు కుర్చీలలోనే ఆశీనులయేరు.

ప్రభు మాట్లాడుతున్నాడు

* * *

ఆ నాడు. అదే స్టేజిమీద యింటర్ కాలేజియేట్ డిబేట్లలో శాంత పాల్గొంది.

'స్త్రీ-పునర్వివాహం గురించిన చర్చ అది.

"స్త్రీకి పునర్వివాహం ఎందుకు కూడదు? చిన్నతనంలో పెండ్లి అయి భర్త, సంసారం, అంటే తెలియని వారికేకాదు...కొంత అనుభవించి, పిల్లలు కలిగిన తరువాత కూడ భర్త చనిపోతే పునర్వివాహం ఎందుకు చేసుకోకూడదు? మగవాళ్ళైతే ఎంతమందిని చంపినా మళ్ళీ పది రోజులు దాటకుండా పసుపుబట్ట కట్ట వచ్చునా? అదే స్త్రీ అయితే జీవితాంతం శ్వేత వస్త్రధారిణియై కోరికలను జయించాలా? ఆమెలో వున్నది మాతం మనుష్య రక్తం కాదా..." అంటూ-ల్లగుద్ది మాట్లాడేసరికి కరతాళ ధ్వనులు మిన్నుట్టాయి.

* * *

కరతాళ ధ్వనులు...

ప్రభుకి అందరూ షేక్‌హాండ్ ఇస్తున్నారు.

"యిదిగోటండీ. మి మిసెస్, పిల్లలు ఇక్కడున్నారు" ఎవరో తమవైపు దారి చూపుతున్నారు...

తల తిరుగుతూంది ... పడిపోతున్నాను ... అనుకుంది.

పడిపోయింది.


* * *

మళ్ళీ తెలివివచ్చేసరికిహోటల్‌రూమ్‌లోవుంది.

ఏమైంది? ఇక్కడికెలా వచ్చింది?

కరతాళ ధ్వనులు అనాటి స్పీచ్...మిసెస్, పిల్లలూ...

ఆడిసాను -జయబాబు



దాహం వేస్తోంది.

మెల్లగా లేచి కూజాలోని నీళ్ళు అందుకో బోయింది.

సవ్వడి విని లోపలికి వచ్చాడు అవతలి గదిలో కూర్చున్న ప్రభు.

పిల్లల్ని రోజూ అక్కడే పడుకోబెట్టాడు

"కూర్చో శాంతా, నేనిస్తాను నీళ్ళు"

"థాంక్స్..." గ్లాసు అందించింది.

"ఎలా వుంది?"

"ఏం? గాభరా చేశానా? ఏమిటో కాస్త కళ్ళు తిరిగాయి ఇప్పుడు బాగానే వుంది".

"కాస్త ఈ రెండు బిస్కట్లుతిని, బోర్నవిటా వేడిది తాగు నీరసం తగ్గుతుంది",

బిస్కట్లు తింటూ, బోర్నవిటా తాగుతూ ప్రభునే చూడసాగింది.

అతను కిటికీలోంచి చీకట్లోకి చూస్తూ నిల్చున్నాడు.

"ఏమిటలా చూస్తున్నావు? చీకట్లోకి?"

"వెలుగురేఖ ఏమైనా కనపడుతుందేమోనని"

శాంత మాట్లాడలేదు

హఠాత్తుగా ఇటు తిరిగి అన్నాడు ప్రభు

"శాంతా...నాతో బొంబాయి వచ్చెయ్య కూడదూ"

శాంత కళ్ళు పెద్దవి చేసుకుని అతని వెపు చూడసాగింది.

"అవును శాంతా ఈ అప్పులూ అన్నీ తీర్చేస్తాను. పిల్లలను మంచి స్కూల్లో చేర్పిస్తాను.

"ఊరిస్తున్నావా?" నవ్వింది.

"లేదు శాంతా నీపట్ల నా ప్రేమ. అభిమానం ఏ మాత్రం తరగలేదనటానికి నిదర్శనమిదిగో.

జేబులోంచి చిన్న పెట్టె తీశాడు

అందులో...ఉంగరం. తెల్లటి రాయితో తళతళ మెరుస్తూ..." శాంత కన్నులు ఆర్ద్రమయేయి

"ఆ రోజు నీకు బహుమతిగా యిద్దామని తెచ్చాను. నీ తండ్రీ అన్నలూ నన్ను అవమానించి పంపేశారు కనీసం నివైనా వాళ్ళని ఎదిరించి వస్తావని ఎంతోకాలం ఎదురుచూశాను. చివరికి నీ పెళ్ళి శుభలేఖ అందింది..." అతని గొంతు పూడుకు పోయింది

"ప్రభూ..."

"నువ్వింకేమీ చెప్పవద్దు గతం నాకనవసరం నువ్వు కావాలి నాకు" చెయ్యి పట్టుకున్నాడు.

"ఒకనాడు స్త్రీ పునర్వివాహం గురించి లెక్చరిచ్చావు అది నువ్వే ఎందుకు ఆచరణలో పెట్టకూడదు? నెమ్మదిగా విడిపించుకుని అతని తల నిమురుతూ అంది

"కాస్త నా మనసు స్థిమిత పడని. నన్ను ఆలోచించుకోనీ..."

"చాలు శాంతా. అంత మాటన్నావు..."

లేచి ఆమెను పడుకోబెట్టి మెడవరకు దుప్పటి కప్పి ప్రక్క గదిలోనికి వెళ్ళాడు.

ఆ రాత్రంతా ఆమె చెవుల్లో మారు మ్రోగుతున్న దొకటేమాట.

"స్త్రీ పునర్వివాహం..." స్త్రీ పునర్వివాహం.. ఆమె కలలో కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు మొదలగు సంఘ సంస్కర్తలందరూ దర్శనమిచ్చారు.

మరునాడు హైదరాబాదు బయలుదేరారు వాళ్ళని యింటిదగ్గర దింపి టాక్సీ మళ్ళింపజేస్తూ అన్నాడు

"మళ్ళీ ఒక పదిహేను యిరవై రోజులలో వస్తాను. నువ్వు ఆలోచించుకుంటే...యిక్కడి వ్యవహారాలన్నీ సెటిల్ చేసుకుని వెళ్ళిపోదాం..."



## సారీ!

డోసుబాబు రెండో అంతస్థునుంచి క్రింద పడ్డాడు.

జనం జాలిపడి అతన్ని ఆసుపత్రిలో చేర్చారు. డాక్టర్ వచ్చాడు చూడటానికి.

"సారీ డాక్టర్! నేనసలు ఆరో అంతస్థునుంచిదూకుదామనుకున్నా...పొరపాటయింది ఆసుపత్రిలో పడ్డాను" అన్నాడు డోసుబాబు.

-సుత్తిశ్రీ (విడుబ్రోలు)

శాంత మాట్లాడకుండా తల వూపింది.

... ... ...

... ... ...

"ఆంటీ..అంకుల్ ఫోటోను ఎన్‌లార్జి చెయ్యమన్నావుట కదా..." పిల్లలకు భోజనం పెట్టి, హాలులో కూర్చుని, విశాఖ విశేషాలను నెమరు వేసుకుంటున్న శాంత తృళ్ళి పడింది.

పక్కింటి పాప ఫోటోలు తెచ్చింది. వాళ్ళ నాన్నగార్కి ఫోటో స్టూడియో వుంది అందుకే వాళ్ళకే యిచ్చి, ఎన్‌లార్జి చేయించి ఫ్రేమ్ కట్టించి తెమ్మంది.

"థాంక్స్ పాపా. మీ డాడీకి చెప్పు ఎంతైందీ బిల్లు పంపమని. డబ్బు పంపిస్తాను"

"అలాగే ఆంటీ అంకుల్ ఫోటోలో కూడ ఎలా నవ్వుతున్నారో చూడండి!"

"అవునమ్మా...ఆయన నవ్వుతూనే వున్నారు"

పాప వెళ్ళిపోయింది.

ఫోటోలో వాసు నవ్వుతున్నాడు. 'అప్పుడే నన్ను మరచిపోయేవా' అంటూ

ఫోటోలని టేబిల్‌మీద పెట్టి వంటగదిలోకి వెళ్ళింది.

... ... ...

... ... ...


గ్యాస్ స్టౌ. పక్కనే సింక్. అల్మారాలు. బీరువాలు...

"ఏమండోయ్...యిల్లంతా మీ యిష్టం వచ్చినట్లు కట్టించుకోండి కానీ...వంటగది మాత్రం నాకు సదుపాయంగా వుండాలిసుమా..."

"అవును. ఆ సామ్రాజ్యానికి మీరేగా అధికారిణి దాని బాధ్యతలు మాకేమి అక్కరలేదు. మీకిచ్చవచ్చినట్లు కట్టించుకోండి..." వాసు కొంటెగా అన్నాడు.

చీర

-జయబాబు





## మంచివాడు

ఓ స్కూలులో 'దేవుడు మంచివాడు' అనే అంశంపై వ్యాసం రాయమన్నారు.

గోపీ ఇలా రాశాడు.

"దేవుడు నిజంగా మంచివాడే. మనం ఎలా పిలిచినా ఏమీ అనుకోడు. ఉదాహరణకి వినాయకుణ్ణే తీసుకుందాం లంబోదరుడనీ, వక్రదంతుడనీ, చేట చెవులనీ-ఏమన్నా తేలిగ్గా తీసుకుంటాడు కానీ హెడ్మాస్టార్ని బోరపొట్ట అంటే చాలు, తోలు వలిచేస్తారు"

-సుత్రిశ్రీ (నిడుబ్రోలు)

"నా కిచ్చగించినది మీరు నచ్చుకోరా..."

"ఎందుకు నచ్చుకోను...నిన్ను..."

.........

"ఏమిటండీ ఈ బాత్ రూం యింత పెద్దది పెట్టేశారు?"

"అదా...ఏమో... ఈ యిల్లు కట్టి యింత అప్పుల్లో మునిగిపోయేనా..."

"అయితే..."

"మళ్ళీపుణ్యతీర్థంబులు సేవించుటపడునో... పడదో..."

"పడకపోయిన?"

"యిల్లాలితో సరిగంగ స్నానాలిక్కడేగావిద్దామని..."

"పటవ్..."

"వెల్ కం..." తన నోటితో ఆమె పెదవులను మూశాడు.

... ... ...

... ... ...

ఇంట్లో ఎక్కడికి వెళ్ళినా ఏమిచూచినా వాసు చూపులు. మాటలే వెన్నాడుతున్నాయి శాంత ఏపనీ చెయ్యలేకపోతోంది.

ఏదో పెద్ద తప్పు చేసినట్లు ఫీలవుతోంది.

పిల్లలు ఆట నుంచి తిరిగివచ్చారు. యింట్లో వంటచేసిన ఛాయలేమీ లేవు శాంత సోఫాలో పడుకుని వుంది.

"మమ్మీ తలనెప్పిగా ఉందా? తలరాయనా" అడిగింది సుధ

"మమ్మీ...ఆకలి" అంటున్నాడు మధు

లేవబోయింది కాని లేవలేకపోయింది.

"నువ్వు పడుకో మమ్మీ. పెట్లో యింకా బిస్కెట్లు, స్వీట్లూ ఉన్నాయి నేను, తమ్ముడు తింటాం..." అంది సుధ.

"అలాగే చెయ్యండమ్మా..." అంది ఓపిక తెచ్చుకుని.

"మరి నీకు..."

"నాకేం వద్దు నన్నిలా పడుకోనీయండి. డిస్టర్బ్ చేయవద్దు"

సుధ, మధు వెళ్ళి వాళ్ళగదలో పడుకున్నారు

నెమ్మదిగా లేచి బెడ్ రూమ్ తలుపు తెరిచింది. వాసు పోయినప్పటి నుండి వేసే వుందది.

టేబిల్ మీద పెళ్ళిఫోటో...

... ... ...

... ... ...

ఆరోజు... గృహప్రవేశంఅయింది. అందరూ వెళ్ళిపోయేరు

పిల్లలను పడుకోబెట్టి. రూమ్ లోనికి వచ్చింది

"ఎన్నాళ్ళకి నాకోరిక తీరింది?"

ఏమిటన్నట్లు చూసింది.

"పిల్లలను వేరే పెట్టి, మనిద్దరమూ..."

"పోండి. మరీ చిన్నపిల్లలై పోతున్నారు

"యిది... మన సామ్రాజ్యం, మన్మధ సామ్రాజ్యం. చిన్నైనా పెద్దయినా మనని మనమే ఏలుకోవాలి..." అంటూ చుట్టేశాడు...

... ... ...

... ... ...

శాంతకి ఉధృతంగా ఏడుపు వచ్చింది. వెక్కి వెక్కి ఏడుస్తూ అలా ఎంతసేపు ఉండిపోయిందో తెలియదు.

* * *

"మమ్మీ... చంద్రశేఖరం బాబాయిగారు వచ్చారు"

"కూర్చోమనమ్మా వస్తున్నా..."

"నమస్కారం బాబాయి..."

"ఏంతల్లీ కులాసాగా వున్నారా? మొన్ననొచ్చాను. ఊరికి వెళ్ళారని తెలిసింది."

శాంత ముఖం వాడిపోయింది.

"చూడమ్మా నువ్వా చదువుకున్నదానివి. ముందుసంగతి ఆలోచించాలి కదా!"

శాంత తలవంచుకుని కాస్సేపు పూరుకుని నెమ్మదిగా అంది.

"మీయిష్టంబాబాయి. నాకు మాత్రం ఎవరున్నారు? మీరందరూ ఎలాగచెప్తే..."

"మానేజరుగారితో మాట్లాడానమ్మా. ఆయన మీకు ఆఫీసులో ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తానన్నారు."

శాంత మాట్లాడలేదు.

భర్త ఆఫీసరుగా పనిచేసిన ఆఫీసులో గుమస్తా ఉద్యోగం?

ఇవేకాబోలు ఓడలు బండ్లవటమంటే.

స్కూటర్ కి ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ చేసి ఆలోనే


మొగుడే కావాలా ?

మొగుడే కావాలా ?

మొగుడే కావాలా ?

మొగుడే కావాలా?

"ఈ జీవితం నాది. నేను కష్టపడితేనవ్వి నేనానందపడితే ఏడిచే ఈ సమాజానికిగానీ, మరెవరికిగానీ నన్ను శాసించే అధికారం ఎవరిచ్చారు?" —భారతి

మొగుడే కావాలా?

ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్
డాషింగ్ సీరియల్ అతిత్వరలో

తీర్చవచ్చు వాసుగారి గ్రాట్యూయిటీ, ఇన్సూ్యరెన్సు వగైరాలతో యింటి అప్పుతీర్చవచ్చు యింక పైనున్నవి... మీరు ఉద్యోగం చేస్తూ నెమ్మదిగా తీర్చుకోవచ్చు"

కాంత ఆలోచిస్తోంది.

"కనీసం ఆ లారీ నెంబరైనా ఎవ్వరూ నోట్ చెయ్యలేదు. ఆ ఓనరునుండి కాంపెన్సేషన్ వస్తే యింత యిబ్బంది లేకపోను"

కాంత యింకా ఆలోచిస్తూనేవుంది.

"మీరు వీటికంగీకరిస్తే సరి. లేదంటే యిల్లు వేలం వేయక తప్పదు"

"వద్దండీ...వద్దు..." హిస్టరిక్‌గా అరచిన కాంత అరపుకు తృళ్ళిపడ్డారు చంద్రశేఖరంగారు

"ఏమిటమ్మా...! అంత ఆవేశం పనికిరాదు" అన్నారు నెమ్మదిగా.

"సారీ...యిల్లు వేలం అనేసరికి ఏమిటోలా అనిపించింది. ఆయన కష్టపడి కట్టుకున్నది యిది ఆయన పేరునే వుండాలి. మీరు చెప్పినట్లే చేస్తాను"

గంభీరంగా అని కళ్ళు తుడుచుకుంటూ లోనికి వెళ్ళింది.

* * *

ప్రభు వచ్చేసరికి తలుపు తాళం వేసివుంది.

ఏమయ్యేరా అని ఆలోచిస్తూ నిలబడేసరికి కాంత వచ్చింది.

"వచ్చేవా? ఎంతసేపైంది?" అని పలుకరించి తలుపుతీసింది.

లోనికి అడుగుపెట్టబోతున్న ప్రభు ద్వారబంధానికి పైన తగిలించివున్న వాసు ఎన్‌లార్జిడ్ ఫోటో చూసి ఆగిపోయేడు.

ఉదయం వేసిన పూలదండ కొద్దిగా వాడివుంది.

ప్రభుకి ఏదో అనుమానం వేసింది. లోనికి వెళ్ళి, సోఫాలో కూర్చున్నాడు.

కాంత కాఫీ తీసుకుని వచ్చింది.

యిదివరకంటే గంభీరంగా, నిశ్శబ్దంగా...

"ఎక్కడికి వెళ్ళావు కాంతా? పిల్లలేరీ?"

"పిల్లలింకా రాలేదు...స్కూలునుంచి"

"మరి..."

"ప్రభూ ... నువ్విదివరలో వచ్చినప్పుడు అగది చూడలేదు కదూ...?"

"అదా...బెడ్‌రూం కదా..."

"వెళ్ళిచూడు..."

అంటే...తనకి గెస్టురూంలో కాకుండా బెడ్‌రూంలో...ప్రభు లోనికి వెళ్ళబోయి చటుక్కున ఆగిపోయాడు.

అదిప్పుడు బెడ్‌రూం కాదు పూజా మందిరం. వాసు ఫొటోకి చుట్టూ పువ్వులూ, ధూప దీపాలు...



పిచ్చి

"ప్రపంచంలో ఆడవాళ్ళకన్నా పదిరెట్లు కాలం మగవాళ్ళలోనే పిచ్చి ఎక్కువగా ఉందట" అన్నారు అనంతం, ఆనందంతో.

"దాంట్లో ఆశ్చర్యమేముంది. పిచ్చెక్కించగల వాళ్ళకి అంత తెలిగ్గా పిచ్చి ఎక్కదులే" అన్నాడు ఆనందం

-సు త్రిశ్రీ (నిడుప్రోలు)

ఇంకా పరిశీలించి చూశాడు.

మందిరానికి ఎదురుగా చాప పరచివుంది. వ్యాసపీఠంలాంటిదానిపై ఏదో పుస్తకం. బహుశ భగవద్గీత కాబోలు...

అయోమయంగా వెనుదిరిగాడు.

ఎడంచేతిని చాచింది కాంత.

ఉంగరం వేలుకు ఎట్టిరాళ్ళు పొదిగిన ప్రధానపు ఉంగరం.

"ఇది ఆయన ప్రధానానికి యిచ్చారు ప్రభూ దీనిని వదలలేను"

"హు..." నిట్టూర్చాడు ప్రభు

"నువ్వు నాకు రెండోసారి దూరమయేవు కాంతా. బహుశ యింక మళ్ళీ నీ యింటికి... రావటం..."

"హల్లో అంకుల్...ఎప్పుడు వచ్చేరు?"

అప్పుడే వచ్చిన సుధ, మధు, మట్టేశారు

"ప్రభూ..." నిలబడిపోయిన ప్రభుని పిల్చింది.

"యీ యింటికి నువ్వు రావటం మానేయట మెందుకు?"

"?????"

"పిల్లలు నిన్ను అంకుల్ అని పిల్చారు. వాళ్ళు అంకుల్‌గా వచ్చి క్షేమసమాచారాలు తెలుసుకోపోతే ఎలా?"

"?????"

"పిల్లలూ...బాబూ, పాపా...యిలారండి. మీరు యింగ్లీషు కాన్వెంటులో చదవటం మానేశారు కదా చక్కగా తేటతెలుగులో మామయ్యా... అని పిలవండి అంకుల్‌ని..."

"అలాగే మమ్మీ ... సారీ ... అమ్మా ... మామయ్యా...మాకేం తెచ్చావు?"

మ్లానమైన ప్రభు ముఖంలో నెమ్మది నెమ్మదిగా చిరునవ్వుల వెలుగురేఖలు పరచుకున్నాయి.

*

మరిచాను

—మన్ మోహన్

